విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న మెదక్‌టుడే దినపత్రికలో విలేకరులుగా పనిచేయుటకు బ్యూరో, మండలలా , జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

RNI NO,TELTEL/2023/88524 మెదక్ టుడే తెలుగు దినపత్రిక MEDAK TODAY

Call us now! 9494117870



RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY తెలుగు దిన పత్రిక...

మంగళవారం, ఆగష్టు 19 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 305


## డీఎంకేకు చెక్ పెట్టేందుకు బీజేపీ సరికొత్త వ్యూహం



**న్యూ ఢిల్లీ :** కౌన్ బనేగా నెక్ట్స్ ఉపరాష్ట్రపతి అనే డైలమాకు తనదైన స్టయిల్‌లో ఫుల్‌స్టాప్ పెట్టింది మోదీ మంత్రాంగం. అన్ని కోణాల్లో ఆలోచించి, అన్ని సామాజిక సమీకరణాల్ని వర్కవుట్ చేసి కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసింది. ఇదే గ్యాప్‌లో పొలిటికల్ ఈక్వేషన్లను బేరీజు వేసుకుని తన్ను తాను శాటిస్‌ఫై చేసుకుంది. ఇందుకోసం బీజేపీ అమలుచేసిన ప్లాన్ ఏంటంటే 'ఆపరేషన్ కొంగునాడు!' అనారోగ్య కారణాల వల్ల తప్పుకుంటున్నా అంటూ సడన్‌గా కుర్చీ దిగి ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా సమర్పించిన జగదీప్ ధన్‌ఖడ్.. దేశవ్యాప్తంగా ఒక పొలిటికల్ సెన్సేషన్‌కి తావిచ్చారు. తప్పుకున్నారా, తప్పించారా అనే చర్చ ఒకవైపు, ఆయనతో ఖాళీ ఐన వైస్‌ప్రెసిడెంట్ పోస్టును ఎవరితో భర్తీ చేస్తారు అనే చర్చ మరోవైపు రాజకీయ రచ్చను రేపింది. ఆదివారం ప్రధాని మోదీతో పాటు పార్టీ అగ్రనేతలు నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్న బీజేపీ పార్లమెంటరీ బోర్డ్ సమావేశం ఓ నిర్ణయం తీసుకుని, ఈ చర్చను మరో మలుపు తిప్పేసింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై సుదీర్ఘంగా చర్చించిన నేతలు తమిళ బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ పేరును ఫైనల్ చేశారు.ప్రధాని మోదీని కలిసిన రాధాకృష్ణన్‌కాగా.. ఎన్డీఏ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తన పేరును ప్రకటించిన తర్వాత.. సీపీ రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారు.. ఈ సందర్భంగా మోదీకి సీపీ రాధాకృష్ణన్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇద్దరూ కాసేపు పలు విషయాలపై చర్చించారు.చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఖరారు కాగానే, గవర్నర్ పదవికి రాజీనామా చేసి మహారాష్ట్ర రాజ్‌భవన్‌కు గుడ్‌బై చెప్పేశారు. గతంలో ఆయన 18 నెలల పాటు ఝార?ండ్ గవర్నర్‌గా చేశారు. తెలంగాణ, పాండిచ్చేరి ఇన్‌చార్జి గవర్నర్‌గా ఉన్నారు. అంతకుముందు రెండుసార్లు కోయంబత్తూరు ఎంపీగా గెలిచి పార్లమెంటు మెట్లెక్కారు. మూడేళ్ల పాటు తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా చేసిన అనుభవం కూడా ఉంది. అప్పట్లో 93 రోజుల పాటు రథయాత్ర చేసి పార్టీ అధిష్టానం గుడ్‌లుక్స్‌లో పడ్డారు.తమిళనాడు కేంద్రంగా పొలిటికల్ ఎక్సర్‌సైజ్కుట్‌చేస్తే, మళ్లీ ఇన్నాళ్లకు తమిళనాట రాజకీయ చక్రం తిప్పే బాధ్యతను పరోక్షంగా ఆయనకు కట్టబెట్టింది హైకమాండ్. అదెలాగంటే, ప్రస్తుతం తమిళనాడు కేంద్రంగా పొలిటికల్ ఎక్సర్‌సైజ్ చేస్తోంది బీజేపీ. త్వరలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటడమే లక్ష్యంగా అన్నాడీఎంకేతో కలిసి పావులు కదుపుతోంది. మదురైలో మురుగన్ మానాడు, తర్వాత చోళ రాజేంద్రుడి సహస్రాబ్ది ఉత్సవాల్లో మోదీ పార్టిసిపేషన్.. ఇలా తమిళనాట అన్ని రకాల ఓటుబ్యాంకుల్ని ప్రసన్నం చేసుకుంటోంది బీజేపీ. ఇప్పుడు అటువంటిదే మరో ట్రంప్‌కార్డ్‌ను బైటికి తీసిందా? రాధాక్రిష్ణన్ ఎంపిక వెనుక పెద్ద స్కెచ్చే ఉందా?

## డిలీటైన ఓటర్ల పేర్లు వెల్లడించిన ఈసీ



**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణక్రింద 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అయితే ఆ 65 లక్షల మంది ఓటర్ల పేర్లను ఇవాళ కేంద్ర ఎన్నికల సంఘం రిలీజ్ చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ ఓటర్ల జాబితాను రిలీజ్ చేశారు. ఆగస్టు 19వ తేదీలోగా డిలీట్ అయిన పేర్లను వెల్లడించాలని సుప్రీం ఆదేశించింది. ఆగస్టు 22వ తేదీలోగా ఆ నివేదికను కోర్టు ముందు సమర్పించాలని సుప్రీం పేర్కొన్నది. సవరించిన ఓటర్ల జాబితాలో.. ఆబ్‌సెంట్, షిఫ్ట్, డెడ్ ఓటర్లు ఉన్నారు. ఏఎస్డీ జాబితాను రోహతాస్, బెగుసురాయి, అర్వాల్ పోలింగ్ బూత్‌ల్లో ప్రదర్శించినట్లు బీహార్ సీఈఓ తెలిపారు.

## ఓటరు జాబితా సవరణ ఓట్ల చోరీకి నూతన ఆయుధం



**న్యూఢిల్లీ:** ఓట్ల చోరీవ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపుతోంది. బీజేపీ , కేంద్ర ఎన్నికల సంఘం కుమ్మక్కై ఎన్నికల్లో భారీ మోసానికి పాల్పడ్డాయని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ కొద్ది రోజులుగా సంచలన ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో ఓటరు జాబితాను సవరించి, పౌరుల ఓటు హక్కును దోచుకుంటున్నారని ఆరోపిస్తూ 'ఓట్ అధికార్ యాత్ర' పేరుతో యాత్ర చేపడుతు న్నారు.ఈ యాత్ర రెండో రోజు సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా అభివర్ణించారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు. 'ఒక వ్యక్తి, ఒక ఓటు' సూత్రాన్ని పరిరక్షిస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు.'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అనేది ఓట్ల చోరీకి కొత్త ఆయుధం. దీనికి ఆధారమే ఈ చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తులు. వారంతా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేశారు. కానీ, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే సమయానికి వారి గుర్తింపు, ఉనికి భారత ప్రజాస్వామ్యం నుంచి తుడిచిపెట్టుకుపోయింది' అని రాహుల్ గాంధీ తన పోస్టులో రాసుకొచ్చారు. బీహార్‌లో చర్యల తర్వాత తమ పేర్లను ఓటర్ల లిస్టు నుంచి తొలగించినట్లు వారు తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ తన వాట్సాప్ ఛానెల్‌లోని పోస్ట్‌లో తెలిపారు. వారి పేర్లను కూడా అందులో ప్రస్తావించారు.

## బహుజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం మైనింగ్ పేరుతో ఖిలాషాపూర్ కోట చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్ర చేసిందని ఆయన ఆరోపించారు. (సోమవారం) సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్? జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటుకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. గత ప్రభుత్వం ఖిలాషాపూర్ కోటపై కుట్రలు చేసిందని.. ఆనాడే కోటపైకి వెళ్లి దాన్ని కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి.ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం అందించిందని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. భారత్ జోడో యాత్ర నిర్వహించారని పేర్కొన్నారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారని, గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలాశాసనమే అని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో తాము చేసి చూపించామంటూ గర్వంగా చెప్పారు సీఎం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కుల గణన చేసి చూపించామని ధీమా వ్యక్తం చేశారు. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా ఉందని తేల్చామని తెలిపారు. విద్య, ఉద్యోగ, ఉపాధితోపాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు చట్టాలు కేంద్రానికి పంపామని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారిందని, అందుకే దాన్ని సవరిస్తూ చేసిన ఆర్డినెన్స్ గవర్నర్‌కు పంపితే ఆయన రాష్ట్రపతికి పంపారని వెల్లడించారు. 5 నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా సైతం చేశామని పేర్కొన్నారు.

## దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు

**హైదరాబాద్,:** డీఎస్సీ- 2024 స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో అధికారులు ఎందుకు జాప్యాన్ని పాటిస్తున్నారో అర్థం కావడం లేదని బాధితుల అసోసియేషన్ ఆందోళన వ్యక్తంచేసింది. 393మంది క్రీడాకారుల నిర్ధారణకు తొమ్మిది నెలలా..? అంటూ ప్రశ్నించింది. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డీఎస్సీ-24 ఎస్జీటీ స్పోర్ట్స్ కోటా బాధితుల అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ కుమారస్వామి శాట్స్, విద్యాశాఖ అధికారుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. తుది లిస్టు కోసం శాట్స్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

## ప్రజలకు ప్రయోజనకరంగా ప్రవర్తించండి

### ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హెచ్చరిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 18 :** లోక్‌సభ సోమవారం రెండు బిల్లులను ప్రవేశపెట్టింది. జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు 2025, ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025. అయితే, ఈ సందర్భంగా ప్రతిపక్ష ఎంపీలు లోక్ సభలో తీవ్ర గందరగోళం సృష్టించారు. ఒక దశలో నిరసనలు, నినాదాలు మిన్నంటడంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా విపక్ష సభ్యుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.సభ్యులు నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం వద్దకు దూసుకు రావడంపై లోక్ సభ స్పీకర్ మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించకుండా ఉండాలని కోరారు. సభను ఉద్దేశించి బిర్లా మాట్లాడుతూ.. 'మీరు నినాదాలు చేస్తున్న ఎనర్జీతో ప్రశ్నలు అడిగితే, అది దేశ ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రజలు మిమ్మల్ని ఇక్కడకు పంపలేదు. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేసే అధికారం ఏ సభ్యునికీ లేదని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. అదే సమయంలో హెచ్చ రిస్తున్నాను' అని స్పీకర్ అన్నారు.ఎంపీల తీరు ఇలాగే కొనసాగితే, తాను 'నిర్ణయాత్మక నిర్ణయం' తీసుకోవలసి ఉంటుందని స్పీకర్ హెచ్చరించారు. 'మీరు ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రయత్నిస్తే, నేను కొన్ని నిర్ణయాత్మక నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది. దేశ ప్రజలు మిమ్మల్ని చూస్తారు. అనేక అసెంబ్లీలలో ఇటువంటి ఘటనలకు సభ్యులపై చర్యలు తీసుకున్నారు. నేను మిమ్మల్ని మళ్ళీ హెచ్చరిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను నాశనం చేయడానికి ప్రయత్నించవద్దు. ఇది మీకు నా అభ్యర్థన' అని బిర్లా అన్నారు.సభ ప్రారంభం కాంగానే ముందుగా, ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయన్స్ సభ్యులు.. త్వరలో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు వ్యతిరేకంగా పార్లమెంటు ప్రాంగణ ంలో తమ నిరసనను కొనసాగించారు. (ఆదివారం) ఎన్నికల కమిషన్ ఈ ఆరోపణలపై స్పష్టత ఇచ్చినప్పటికీ ఇండియా కూటమి సభ్యులు నిరసన కొనసాగిస్తూ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగించడంతో స్పీకర్ పై విధంగా స్పందించారు.

## అభివృద్ధిని ప్రచారం చేసే బాధ్యత సోషల్ మీడియా వారియర్లదే : మంత్రి ఉత్తమ్



**కోదాడ :** కాంగ్రెస్ ప్రభుత్వం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో వందల కోట్ల రూపాయలతో చేస్తున్న అభివృద్ధి గురించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సిన బాధ్యత సోషల్ మీడియా వారియర్లదేనని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో రెండు నియోజకవర్గాల సోషల్ మీడియా వారియర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రెండు నియోజకవర్గాలలో దవాఖానలు, రోడ్లు, సాగు నీరు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, ఎత్తిపోతల పథకాలు తదితర అభివృద్ధి పనులపై ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా, వాట్సాప్‌లలో పోస్టులు పొందుపర్చి క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కలిగించే విధంగా సోషల్ మీడియా వారియర్లు కృషి చేయాలన్నారు. నిబద్ధతగా పనిచేసే సోషల్ మీడియా వారియర్లకు సంపూర్ణ గౌరవం, గుర్తింపుతోపాటు తగిన సాయం కూడా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా శ్రీధర్ రామస్వామి బాధ్యత వహిస్తారని మంత్రి చెప్పారు. తటస్థ ఓటర్లు సహాయక సంఘాలు, వాట్సాప్ గ్రూపులు, చానళ్లు సృష్టించి వారికి మన పోస్టులు చేరేవిధంగా చూడాలని సూచించారు. అదేవిధంగా తప్పుడు ప్రచారాలను ఖండించాలని, వాస్తవ పోస్టులను పొందుపరచాలని తెలిపారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలకు 600 పోలింగ్ బూతులకు సోషల్ మీడియా వారియర్లను ఏర్పాటు చేయాలని అన్నారు. సెప్టెంబర్ 15న తిరిగి సమావేశం నిర్వహిస్తామని, బాధ్యతగా పనిచేసే వారియర్లకు గుర్తింపు కార్డులు, ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు సోషల్ మీడియా వారియర్లు పాల్గొన్నారు.

## హరీశ్ రావు ప్రెస్‌మీట్ ఎఫెక్ట్.


### నీటిని విడుదల చేసిన అధికారులు



**హైదరాబాద్ :** కృష్ణా, గోదావరి నీళ్లు సముద్రం పాలైతుంటే రేవంత్ రెడ్డి కనులప్పగించి చూస్తున్నాడు . కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని చెప్పిన మీ అబద్ధాన్ని నిజం చేసేందుకే మోటార్లను ఆన్ చేయడం లేదా..? రేవంత్ రెడ్డి అని సిద్ధిపేట క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారని తెలిసిందే. వరద నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లు, చెరువులు నింపితే యాసంగిలో లక్షల ఎకరాల పంట పండుతుంది.వెంటనే మోటార్లను ఆన్ చేసి రోజుకి రెండు టీఎంసీలు నీళ్లు మిడ్ మానేరుకు, అక్కడినుండి మిగతా రిజర్వాయర్లకు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కాళేశ్వరం మోటార్లను కక్షపూరితంగా పనికిరాకుండా చేయాలని రోజుకు రెండుసార్లు ఆన్ ఆఫ్ చేస్తున్నారు. వెంటనే మోటార్లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వాలి.. లేదంటే రైతులతో వేలాది మందిగా కదిలి వచ్చి మేమే మోటార్లను ఆన్ చేస్తామని ప్రభుత్వాన్ని హరీశ్ రావు హెచ్చరించారు.ఈ నేపథ్యంలో రైతుల కోసం మోటార్లు ఆన్ చేస్తామని హెచ్చరించగానే కాంగ్రెస్ సర్కారు దిగొచ్చింది. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్లోకి నీళ్లు విడుదల చేయకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి లేఖలో స్పష్టం చేసిన హరీశ్ రావు.. మరోవైపు కాళ్లేశ్వరం రిజర్వాయర్లను ఖాళీగా పెడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డికి సవాళ్లు విసిరారు.వరుస హెచ్చరికలకు తలొగ్గిన ప్రభుత్వం అన్నపూర్ణ, రంగనాయక సాగర్ రిజర్వాయర్లలోకి ఈ రోజు ఉదయాన్నేఅధికారులు హుటాహుటిన నీటి ఎత్తిపోతలు ప్రారంభించారు. మొక్కుబడిగా కాకుండా రిజర్వాయర్లు పూర్తిగా నిండే వరకు నీటిని ఎత్తిపోయాలని ప్రభుత్వానికి హరీష్ రావు సూచించారు. తమ పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని దిగొచ్చేలా చేసిన హరీశ్ రావుకు రైతాంగం అంతా కృతజ్ఞతలు తెలిపింది

## శ్రీశైలం జలాశయానికి భారీగా వరద

### తొమ్మిది గేట్లను ఎత్తిన అధికారులు



**శ్రీశైలం :** ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద పెరుగుతున్నది. దాంతో అధికారులు తొమ్మిది గేట్లను పది అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుకు 2,74,697 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తున్నది. జూరాల, సుంకేశుల నుంచి పెద్ద ఎత్తున వరద కొనసాగుతున్నది. దాంతో అధికారులు దిగువకు 3,05,553 క్యూసెక్కులు వదులుతున్నారు. దాంతో వరద నాగార్జున సాగర్ వైపు వెళ్తున్నది. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.7080 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 197.4617 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుతం కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి కొనసాగుతున్నది.

## రామంతాపూర్ ఘటనలో మృతులకు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా




**హైదరాబాద్:** రామంతాపూర్ ఘటనలో మృతి చెదిన బాధితులకు ప్రభుత్వం రూ. 5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నాలుగు తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్నారు. నాలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

## అమరావతికి కొత్త రూపం ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**అమరావతి,ఆగస్టు18:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఏపీ సచివాలయంలో (సోమవారం) జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈ భేటీకి సంబంధించిన విషయాలను మీడియాకు మంత్రి నారాయణ వెల్లడించారు. భూముల కేటాయింపు విషయంలో మంత్రివర్గ ఉపసంఘం తీసుకున్న నిర్ణయాలకు సీఆర్డీఏ అథారిటీలో ఆమోదముద్ర వేశామని తెలిపారు. వీటిని ఈనెల 21వ తేదీన జరిగే కేబినెట్ భేటీలో వీటి20వేల మందికి ఉద్యోగాలు. మంగళగిరిలో గ్లోల్డ్స్ క్లస్టర్, జమ్స్ అండ్ జ్యూలరీ పార్కు కోసం 78 ఎకరాల్లో రూ. 5000 కోట్ల పెట్టుబడులు , 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుం టున్నామని స్పష్టం చేశారు. అసైనీలకు తిరిగి సర్టిఫికెట్లు ఇచ్చిన వారికి గతంలో పట్టా, అసైనీ అని రాసి ఇచ్చేవారని... దానిలో అసైనీ పదాన్ని తీసేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని పేర్కొన్నారు మంత్రి నారాయణ.

మెదక్ టుడే
మంగళవారం, ఆగస్టు 19 2025

## ప్రజలందరూ సురక్షితంగా ఉండాలి

**- అదనపు కలెక్టర్ నగేష్**




**మెదక్.. చిట్కుల్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్** శిథిలావస్థకు చేరిన భవనాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఉండరాదు. భారీ వర్షాలను దృష్టి లో పెట్టుకొని వాతావరణ శాఖ చేసిన భారీ వర్షసూచన నేపథ్యంలో. సోమవారం బిఅడిషనల్ కలెక్టర్ నాగేష్ చిట్కుల్ చాముండేశ్వరి బ్రిడ్జ్, భద్రియా తాండ లో పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ నాగేష్ మాట్లాడుతూ.. వరద ప్రవాహ తాకిడి ఎక్కువ ఉందని భద్రత కట్టుదిట్టం చేయాలని అన్నారు. భద్రి తాండ కట్ట డ్యామేజ్ ను మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. చెరువులు, గండ్లు ఉంటే ఇరిగేషన్ శాఖ అధికారులకు, గ్రామాలలో వర్షానికి ఇల్లు కూలిపోయిన పాక్షికంగా దెబ్బతిన్న వెంటనే పంచాయతీ సెక్రెటరీలు తాసిల్దార్ కు రిపోర్టు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ సహదేవ్, జిల్లా పౌర సరఫరాల అధికారి నిత్యానందం, ఎంపీడీవో ప్రశాంత్, నిత్యానందం, ఏపీవో శ్యామ్, ఇన్చార్జ్ ఎంపీఓ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు.

**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి పురస్కరించుకొని సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మెదక్ పట్టణంలోని పసుపులేరు ప్రధాన రహదారిపై గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున గౌడ్ మాట్లాడుతూ...బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం,బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన



మహాయోధుడు పాపన్న అని కొనియాడారు. నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణమన్నారు. సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాటస్ఫూర్తిని భావితరాలకు అందించాలని కోరారు.బహుజన వీరుడు పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన స్ఫూర్తిని అందరూ కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి,అకిరెడ్డి.కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ అంజనేయులు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, మాయ మల్లేశం,పట్టణ పార్టీ కోకన్వీనర్లు గడమీది.కృష్ణ గౌడ్, లింగారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్, నాయకులు చంద్రశేఖర్ గౌడ్, కిష్టయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి 11 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస రావు

**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**



సోమవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి.డి.వి. శ్రీనివాస రావు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లాపోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి. వి. శ్రీనివాస రావు తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## చిన్న శంకరంపేట మండలంలోని జంగారాయి గ్రామంలో యూరియా కోసం రైతన్నలు పరుగులు

**చిన్న శంకరంపేట, ఆగస్టు 18** మెదక్ టుడే చిన్న శంకరంపేట మండలంలోని జంగారాయి గ్రామంలో యూరియా కోసం రైతన్నలు పరుగులు తీశారు, ఒక ఆధార్ కార్డు చొప్పున రెండు సంచులు తప్ప ఎక్కువ ఇవ్వడం లేదనీ రైతన్నలు ఆందోళన వ్యక్తం చేశారు. బారస పార్టీ జంగారాయి గ్రామ అధ్యక్షుడు గడ్డం సురేష్ మాట్లాడుతూ, గత కేసీఆర్ ప్రభుత్వంలో రైతులకు ఎప్పుడూ కూడా ఇలాంటి ఇబ్బందులు కలగలేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయని, రైతులు చెప్పులు లైన్ లో పెట్టీ



ఎరువుల గురించి వేచి చూడాల్సి వస్తుందని ఇలాంటి సంఘటనలు గత ప్రభుత్వంలో ఎప్పుడూ చూడలేదని, ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.

## బీజేపీ ఆధ్వరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు మెదక్ పట్టణంలో శ్రీ రేణుక దేవి ఆలయం వద్ద.

**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సోమవారం నాడు మెదక్ పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ నేతృత్వంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి నిపురస్కరించుకొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ 18 ఆగస్టు 1650 వ సంవత్సరంలో సామాన్య కుటుంబంలో జన్మించి తురుష్క సైనికుల ఆగడాలను ఎదిరించిన తెలంగాణ చత్రపతి గా గోల్కొండ నవాబులకు తన పరాక్రమణ చూపించి బడుగు బలహీన వర్గాల భూములను వారి శ్రమను దోచుకుంటున్న జాగిర్దారులను.. జమీందారు .. సుబేదార్. వ్యవస్థ ను వ్యతిరే కించి కుల మతాలను బట్టి శిస్తులు వేస్తున్న తురుష్క సైనికుల పై దండెత్తిన యోధుడిగా. 3000 మందితో..సైన్యాన్ని ఏర్పాటు



చేసుకుని మొఘల్ సామ్రాజ్యంలో గోల్కొండ కోటను జయించిన తెలంగాణ వీరుడు గా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చరిత్ర ను తెలంగాణ ప్రభుత్వం పాఠ్యాంశంలో చేర్చాలని కోరారు... బిజెపి మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు వారి సేవలు స్ఫూర్తిదాయకమైనవని.. మొగులై దౌర్జ న్యాలను ఎదిరించి గోల్కొండ ఏలిన బహుజన చక్రవర్తిగా అభివర్ణించారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొండన్ సుభాష్ గౌడ్ ఎం ఎల్ ఎన్ రెడ్డి కార్యదర్శి కల్కి నాగరాజ్ మెద క్ పట్టణ బిజెపి అధ్యక్షుడు నాయిని ప్రసాద్ బక్క వారి శివ అల్లం మధు శ్రీనివాస్ ఆంజనేయులు జిల్లా నాయకులు లోకేష్ నల్లాల విజయ్..సంగీత రాహుల్. తదితరులు పాల్గొన్నారు

## నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

వర్షాల వల్ల జిల్లా లో వాగులు ఉధృతంగా ప్రవహిస్తునందున ఏ ఆపద వచ్చిన లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్-100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 87126 57888కు సమాచారం అందించగలరు నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాల వల్ల ఏ ప్రమాదం సంభవించిన వెంటనే పోలీస్ వారికీ సమాచారం అందించాలని, ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ జిల్లా ఎస్పీ తెలిపారు.వర్షాల వల్ల ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని, రహదారుల పై గాని , ఇతర ప్రదేశాల లో ఏ సమస్యా తలెత్తిన వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ , వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు గస్తీ పోలీసులను అప్రమత్తంగా ఉండేలా ఆదేశించినట్లు ఎస్పీ తెలిపారు.నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోకల్ పోలీస్ అధికారులకు లేదా డయల్- 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ నెంబర్ కు o91 87126 57888 సమాచారం అందించినచొ తక్షణ సహాయక రక్షణ చర్యలు పోలీస్ అధికారులు చేపడతారని



జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు తెలిపారు.జిల్లా ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి.నిరంతరాయంగా కురుస్తున్న వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించగలరు.1) వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.2) ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది.3) ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు.4) శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ,మట్టీ గోడలు తో ఉన్న ఇళ్ళలో, ఉధృతంగా ప్రవహించే నాలల దగ్గర ఉండే నివాసలలో ఉండకండి,అవి ఊహించని విధంగా కూలిపోయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.5) రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద ,బోర్ ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను,ఫ్యూజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు.6) వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.7) చిన్నపిల్లలు మరియు ఈత రానివారు ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువు లోకి ఈత కు గాని లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. తల్లిదండ్రులు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.8) వాహనదారులు ప్రయాణించేటప్పు డు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకు పోయి , గుంతలు ఏర్పడి , అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంత లు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.9) వరదల వలన డ్రైనేజి కాలువల మ్యాన్ హోల్స్ వాటికవే తెరువబడి ఉంటాయి కావున జాగ్రత్త గా ప్రయాణించగలరు.10) వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నపుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయకండి.11.అవసరమైతేనే ప్రయాణాలు చేయాలి.

## మంజీరా నది పరివాహక ప్రాంతప్రజలు అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్.. తూప్రాన్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

సింగూర్ ప్రాజెక్టులో క్రమీపి పెరుగుతున్న నీటిమట్టం రానున్న 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు ప్రజలు అత్యవసరం అయితేనే ఇళ్ళ నుండి బయటకు రావాలి లిజనజీవనం స్తంభించిపోకుండా, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా తక్షణ చర్యలు క్షేత్రస్థాయిలో ప్రజలను రక్షించేందుకు జిల్లా పాలన యంత్రాంగం సిద్ధంగా ఉంది మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. సోమవారం ఆయన తూప్రాన్ మండలం కిష్టాపూర్ గుండ్రెడ్డిపల్లి వెళ్లే రహదారి పై వెళ్తున్న హల్దీ వాగును ,వెల్దుర్తి మండలం వెల్దుర్తి ఉప్పిలింగాపూర్ రోడ్ లోని హల్దీ పై ఉన్న బ్రిడ్జిని క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న 48 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు మన పక్క జిల్లాలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు పడుతున్న నేపద్యంలో దూర ప్రాంత పర్యటనలు వాయిదా వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ పోలీస్ పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులు జాయింట్ బృందాలు ఏర్పాటు చేసి యావత్ జిల్లా యంత్రాంగం ప్రజలకు రక్షణగా ఉందని భరోసా కల్పిస్తూ ప్రజలకు తక్షణ సహాయ సహకారాలు అందించాలన్నారు ఎక్కడైనా రోడ్లు తెగిపోవడం వంటివి జరిగితే, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని, చెప్పారు.. పొంగి పొర్లుతున్న వాగులు దాటకుండా పటిష్ట బందోబస్తు, బారికేడ్లు ఏర్పాటు చేసేలా పటిష్ట చర్యలు తీసుకున్నట్టు చెప్పారు చెరువులు, వాగులు, నదుల వద్దకు ప్రజలు వెళ్లకుండా నియంత్రిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో విధుల్లో ఉంటూ, అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అండగా ఉందనే భరోసాను ప్రజలకు కల్పించాలని హితవు పలికారుఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య తాసిల్దారులు, పంచాయతీ సెక్రటరీలు సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కసాన్ పల్లి విద్యార్థులకు దాతల ద్వారా స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ


**చేగుంట ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలంలోని కసాన్ పల్లి గ్రామము లో గల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల అంకితభావానికి,విద్యార్థుల ప్రతిభకు ముగ్ధులై విద్యార్థులకు ఏదైనా సహాయం చేయాలని ముందుకొచ్చారు గజ్వేల్ కేంద్రంగా పనిచేసే (స్వామి వివేకానంద సేవా) సమితిసభ్యులు. కసాన్ పల్లి పాఠశాల ప్రైవేట్ పాఠశాలల కంటే బ్రహ్మాండంగా పనిచేస్తుందని కొంతమంది ఉపాధ్యాయ మిత్రుల ద్వారా తెలుసుకున్న సొసైటీ సభ్యులు ప్రధానోపాధ్యాయురాలు సంగీతను సంప్రదించి విద్యార్థుల అవసరాలు ఏమి ఉన్నాయో చెప్పండి మేము ఎంతో కొంత సహాయం చేస్తాం అని అడగడం జరిగింది.ప్రధానోపాధ్యాయురా లు సంగీత సూచన



మేరకు సొసైటీ సభ్యులు అందరూ కలిసి పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడే సుమారు రూ.20 వేల విలువ గల స్పోర్ట్స్ దుస్తులను ఈ రోజు ప్రధానోపాధ్యాయురాలు సంగీత ఆధ్వర్యం లో పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భ ంగా హెచ్ఎం సంగీత మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు ఉచితంగా అందించిన స్వామి వివేకానంద సేవా సమితి సభ్యుల దాతృత్వాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సచిన్,మహేందర్ రెడ్డి,శ్రీధర్ రెడ్డి,అబ్దుల్ కరీమ్, హరీష్ రెడ్డి,శ్రీమతి నిఖిల రెడ్డి తో పాటు ఉపాధ్యాయుడు రాజశేఖర్, పంచాయితీ కార్యదర్శి నాగరాజు,గ్రామస్తులు శ్రీనివాస్ రెడ్డి,రాజిరెడ్డి,భాగ్య,శోభారాణి, నాగులు,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ




**పాపన్నపేట, ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్విగ్రహావిష్కరణ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సోమవారం నార్సింగి గ్రామం లోని ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మండల గౌడ సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి సమాజానికి ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. విగ్రహ దాత పిరంగి లావణ్య నారాయణ గౌడ్ ను శాలువాతో సంఘం సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీకని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి 375వ జయంతోత్సవ వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అన్ని వర్గాలను కలుపుకొని అప్పటి నియంతృత్వ, నిరంకుశ శక్తులకు వ్యతిరేకంగా పాపన్న గౌడ్ పోరాడారని గుర్తు చేశారు. పాపన్న జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, మహనీయులు స్ఫూర్తిగా తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందన్నారు. వేడుకలలో బీసీడీవో గంగా కృష్ణ,జిల్లా గౌడ





సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ గౌడ్ కమ్యూనిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**- రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం**

**- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి**

**- పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు**

**- యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల**





**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హల్ నుండి ఎస్పీ డి.వి శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు..ఈ వీసీ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు.యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ వ్యవసాయ అధికారులతో సమీక్షిం చారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. ఈ వీసీ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి.**



**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం ఒక ప్రకటనలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజలు ఎవరు కూడా వాగులు,దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని తెలిపారు. వర్షాలు,గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు,వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇంకో రెండు రోజులు అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను,సహాయ సహకారాలను పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగే చోట బీఆర్ఎస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండి వారికి సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు.

## బహుజన రాజ్యస్థాపకుడు సర్వాయి పాపన్న గౌడ్

**-375వ జయంతి వేడుకలు**



**చిన్న శంకరంపేటబీ ఆగస్టు 18బీ మెదక్ టుడే**

చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ గుడి వద్ద సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కుల మత జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం కృషి చేసిన బహుజన పోరాట యోధుడు, విప్లవ కారుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, సామాజిక న్యాయం అమలు చేసిన గొప్ప సామాజిక విప్లకారుడు అని వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు భూమిగారి దుర్గా గౌడ్, శంబుని రాజ్ కుమార్,మాజీ సర్పంచ్ నీరజ పవన్ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీ నాంపల్లి ,కిషన్ గౌడ్, సిద్దా గౌడ్ ,కృష్ణ గౌడ్, నరసింహులు గౌడ్, ముత్యాల గౌడ్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దస్ రాధా మల్లేష్ గౌడ్**



**మెదక్ ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్ ప్రతినిది** వివిధ జిల్లాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి చెరువులు మత్తల్లు దుంకుతున్నాయి ఎవరు కూడా వాగులు దాటే ప్రయత్నం దయచేసి చేయొద్దు. మెదక్ మరియు నర్సాపూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ ఆఫీసుల్లో కానీ స్కూళ్లలో కానీ సంఘ భవనాల్లో కానీ పునరావాసం పొందాలని మనవి. ఏదైనా సమస్య ఉంటే అధికారులను సంప్రదించి వారి సూచనలను సహాయ సహకారాలను పొందండి ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలని మనవి..ఏ గ్రామంలోనైనా ఎలాంటి ఇబ్బందులు ఉన్న బిజెపి నాయకులు వెంటనే స్పందించి తగిన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలి వారు బిజెపి నాయకులను కోరారు

## చేగుంట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు





**చేగుంట ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జన్మదిన వేడుకలు వివిధ మండల గ్రామాల గౌడ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడినది. వారు మాట్లాడుతూ 375 సంవత్సరాల క్రితం కిసాలాపూర్ లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాన్య కుటుంబంలో పుట్టి బడుగు బలహీన పేదవారు కొరకు అన్యాయం జరుగుతుందని మొగల్ చక్రవర్తుల అరాచకాలను ఓర్వలేక సాకలి, మంగలి, కమ్మరి,వడ్రంగి, ఇలాంటి ఒక 12 కులాల నుండి 12 మందిని ఆయన సమకూర్చుకొని 12 మందితో పాటు 12 వేల సైన్యాన్ని సమకూర్చుకొని 18 కోటల్ని కొల్లగొట్టి చివరి వరకు గోల్కొండ కోటను స్వాధీనం చేసుకొని ఆయన రాజ్యం ఏలినటువంటి చక్రవర్తి గతంలో 2018-19 సంవత్సరంలో ఢిల్లీ ఢిల్లీకి పోవడం జరిగినది. సామాన్య కుటుంబంలో పుట్టినటువంటి వ్యక్తి కుటుంబానికి చేస్తే ఏమి వస్తుంది నా కుల బంధువులకు చేస్తే నా పేరు ఉంటుందని ఆ రోజులనే యుద్ధాలు చేసిన వ్యక్తి, తెలంగాణ ప్రభుత్వం వచ్చాక సర్దార్ పాపన్న చరిత్ర తెలుసుకొని అధికారికంగా చేయాలని ఉద్దేశంతో గత సంవత్సరం ప్రభుత్వం జన్మదినం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము .ఇప్పుడు ఉన్న ప్రభుత్వం నిన్ననే ప్రకటించిది సర్వాయిపేట ఏరియాలో అక్కడ ఉన్న కోటని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం ఐదు కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగినది.ట్యాంకు బండ్ మీద ఆయన విగ్రహం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అంగీకరించినది. స్థల పరిశీలన కూడా చేయడం జరిగినది. అని అన్నారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మండల గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులు, రాష్ట్ర నాయకుడు కిషన్ గౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగినది.

# వడియారం నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మదిన వేడుకలు



**చేగుంట ఆగస్టు 18 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం వడియారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించబడినవి.మెదక్ జిల్లా నూతన గౌడ సంఘం కన్వీనర్ అంకన్న గారి వెంకట గౌడ్, చేగుంట మండల్ నూతన గౌడ సంఘ అధ్యక్షుడు తీగల యాద గౌడ్ మాట్లాడుతూ 375 సంవత్సరంలో కిసాన్పుల్లో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాలకు అన్యాయం జరుగుతుందని మొగల్ చక్రవర్తుల అరాచకాలను భరించలేక అనగారిన కులాల కుటుంబాలు పడుతున్న కష్టాలు వారు పెడుతున్న బాధలు ఇతను చూసి ధైర్య సాహదాలతో అరాచకాలు చేస్తున్న మొగలైలను ఎదురుకోవాలని సుమారు 200 గ్రామాల యువతను భువనగిరి కోటను అడ్డగా చేసుకొని మొగలాయిలను తరిమికొట్టి ఈ రెండు వేల మంది యువకులను నానా రకాల విద్యలు నేర్పించి ఫిరంగి తూటాలతో వాన విద్యలు సుమారు 10 15 విద్యలు నేర్పి వారితో గుర్రపు స్వారీ తో గోల్కొండ మొగలాయిల చక్రవర్తి ఢిల్లీ సుల్తాన్ ఔరంగాజేబ్ వారికి పూలు కుతుబ్షాని చిత్తగా ఓడించి బోనగిరి కోటకు సంబంధించిన 12 కోట్ల లను తెలంగాణలో ఉన్న కోటలను వర్షపారచుకొని తగిన అశ్వశాలను ఏర్పరచుకొని యుద్ధ సామాగ్రిని ఏర్పాటు చేసుకొని గోల్కొండ ఖిల్లా పై ఉన్న మొగలాయి సామ్రాజ్యాల్లో ఉన్న సామంతులను చిత్తశుద్ధిగా ఓడించి గోల్కొండ కిలపై 1638 వ సంవత్సరంలో జగన్మాత రేణుక తల్లి దేవాలయం నిర్మాణం చేసి గోల్కొండ కిలపై జెండా ఎగరవేశారు గోల్కొండ కిలపై జెండా ఎగరవేశాడు. నాటి నుండి సుమారు 2సంవత్సరాల వరకు మహారాష్ట్ర చత్రపతి శివాజీ ఏరియా తెలంగాణలో సర్వే పాపన్న గౌడ్ ఏరియా ఈ రెండు ప్రదేశాలకు అప్పటి మొగలాయిలు లేకపోయినారు. తదుపరి వీరును మట్టుపెట్టాలని వెనుక దెబ్బ తీయాలని ఆయన పండుకున్న సమయంలో అక్కడ ఉన్న మొగలైల కార్మికులతో సర్వాయి పాపన్న తలకాయను ఖండించి గోల్కొండ కిలకు వేలాడదీసినారు. అయినా సర్వాయి పాపన్న గౌడ్ ఆయన రక్తం వేడిగాఔరంగాజేబ్ వారికి పూలు ఉన్నంతవరకు సూర్యచంద్రులు ఉన్నంతవరకు మీ మొగలాయిల సామ్రాజ్యాలు నాశనం అవుతాయి. అణవారిన వర్గాలు బాగుపడతాయి అని మూడుసార్లు జై భారత్ మాతాకీ జై అంటూ ప్రాణాలు వదిలినాడు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మెదక్ జిల్లా నూతన గీతా కార్మికుల సంఘ కన్వీనర్ అంకన్న గారి వెంకట గౌడ్, చేగుంట మండల్ నూతన గౌడ సంఘం అధ్యక్షుడు తీగల యాదయ్య గౌడ్, దుబ్బాక యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యాయవాదులు సాయికుమార్ గౌడ్, రామస్వామి గౌడ్, భూమా గౌడ్, రాజు గౌడ్,శ్రావణ్ గౌడ్, మహేష్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, జస్వంత్ గౌడ్, చిన్న యాదగౌడ్, బాలకృష్ణ గౌడ్, కొంతలపల్లి జనార్ధన్ గౌడ్, కొంతాలపల్లి పెంట గౌడ్, అంసన్పల్లి రమణ గౌడ్, శివ రాములు గౌడ్, శ్రీశైలం గౌడ్, అంకుల వెంకట్ గౌడ్, నారాయణ గౌడ్, తిగల చిన్న రాములు గౌడ్, తీగల పెద్ద రాములు గౌడ్, తీగల పెద్ద సత్యనారాయణ గౌడ్, వెంకట గౌడ్, నాగరాజుగౌడ్, ముకుందం గౌడ్, లచ్చి నర్సిగౌడ్, అంకన్న గారి లింగమయ్య గౌడ్ అండ్ సన్స్ గిరి గౌడ్, మురళి గౌడ్,రామకృష్ణ గౌడ్,మనీష్ గౌడ్, సచిన్ గౌడ్,రాకుల్ గౌడ్, అంకన్న గారి చిన్న వెంకట గౌడ్, సిద్ధిరాములు గౌడ్, ఆంజనేయులు గౌడ్,రామచంద్రన్ గౌడ్, గ్రామ నాయకులు బి స్కీ రామచంద్రారెడ్డి, నాగరాజు, గౌడ సంఘం తో పాటు గ్రామంలో గల యువన యువజన సంఘాలు అన్ని కుల సంఘాలు మహిళా సంఘాలు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నాయి .

## నిన్ను మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనివ్వను తమిళనాడు సీఎం స్టాలిన్‌కు శశికళ ఛాలెంజ్



తమిళనాడు : ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కు ఏఐఏడీఎంకే మాజీ నాయకురాలు వీకే శశికళ సవాల్ విసిరారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేపార్టీని గెలువనివ్వనని, స్టాలిన్‌కు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఇవ్వబోనని శపథం చేశారు. అమ్మ జయలలిత తమిళనాడు రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, ఇప్పటి పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు.'ఈ ఎన్నికల్లో ప్రజలు బాగా ఆలోచించి ఓటు వేయాలి. అమ్మ జయలలిత తమిళనాడును ఎంతో అభివృద్ధి చేశారు. కానీ ప్రస్తుత పరిస్థితి అందుకు పూర్తి భిన్నంగా ఉంది. నాకు నిద్ర కూడా సరిగా రావడంలేదు. మేం మంచి పాలన అందించాం. అందుకే ఇప్పటి పరిస్థితుల వల్ల కలిగే బాధ మాకు మాత్రమే తెలుసు. నిన్ను (స్టాలిన్‌ను) మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనివ్వను. మరోసారి నువ్వు అధికారంలోకి రాలేవు.' అని శశికళ వ్యాఖ్యానించారు. ఆఖరికి ఏఐఏడీఎంకే ప్రభుత్వంలో కూడా పారిశుద్ధ్య కార్మికులను ప్రైవేటైజ్ చేశారని శశికళ గుర్తుచేశారు. అది కూడా కరెక్టు కాదని అన్నారు. జయలలిత బతికి ఉంటే అలా జరిగేది కాదని చెప్పారు.

## విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా తిరుచ్చి శివకు ఛాన్స్




న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నిక వేడెక్కుతోంది. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను తమ ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్డీయే ప్రకటించడంతో విపక్ష 'ఇండియా' కూటమి సైతం తమ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగా డీఎంకే రాజ్యసభ ఎంపీ తిరుచ్చి శివ ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా 'ఇండియా' కూటమి ప్రకటించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడు నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్డీయే ప్రకటించడంతో, అదే తమిళనాడు నుంచి డీఎంకే అభ్యర్థిని దించడం ద్వారా బీజేపీ వ్యూహాన్ని తిప్పికొట్టాలని 'ఇండియా' కూటమి భావిస్తోందని ఆ వర్గాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక జరుగనుండగా, ఈనెల 21వ తేదీతో నామినేషన్ గడువు ముగియనుంది. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికకోసం రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కార్యాలయంలో కూటమి ఫ్లోర్ లీడర్లు సోమవారంనాడు సమావేశమయ్యారు. కూటమి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించే అవకాశాలు కూడా ఉన్నాయి.

## కేంద్రం నుంచి 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాలి కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి



ఢిల్లీ: రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలందరు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని మేము డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయింట్మెంట్ కోరినట్లు వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీలో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయింట్మెంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

## పాక్‌లో ఆకస్మిక వరదలు.. 350కి చేరిన మృతుల సంఖ్య



ఇస్లామాబాద్: ఉత్తర పాకిస్థాన్ లో వానలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఆకస్మిక వరదల వల్ల ఖైబర్ ఫక్తునక్వా ప్రావిన్సులోని బునేర్ జిల్లాలో సుమారు 350 మంది మరణించారు. ఇంకా 200 మంది మిస్సింగ్‌లో ఉన్నారు. సోమవారం రెస్క్యూ ఆపరేషన్ స్తంభించింది. దేశవ్యాప్తంగా భీకరంగా వర్షాలు కురుస్తున్నాయి. దీని వల్ల అనేక నదుల్లో నీటి మట్టం పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడడం వల్ల భారీ నష్టం జరిగింది. శిథిలాల కింద అనేక మంది చిక్కుకున్నారు. రెస్క్యూ వర్కర్లకు వాలంటీర్లు సహకరిస్తున్నారు. ఉదయం మళ్లీ వర్షం కురవడంతో.. రిలీఫ్ ఆపరేషన్స్ నిలిపివేశారు. బునేర్ జిల్లాలో 12 గ్రామాలు పూర్తిగా కొట్టుకుపోయాయని, 219 మంది మృతదేహాలను రికవరీ చేశారు. బురద, రాళ్ల కింద డజన్ల సంఖ్యల మృతదేహాలు చిక్కుకున్నాయి. ఖైబర్ ఫక్తునక్వా ప్రావిన్సులో ఇంకా 200 మందికిపైగా ఆచూకీ లేరు. శుద్ధమైన నీరు, ఆహార కొరత ఉన్నట్లు ఓ వాలంటీరు పేర్కొన్నాడు. గత ఏడాదితో పోలిస్తే వర్షాకాలం 50 నుంచి 60 శాతం అధికంగా ఉన్నట్లు నేషనల్ డిజాస్టర్ ఏజెన్సీ తెలిపింది. 2022లో వచ్చిన వర్షాల వల్ల మూడో వంతు దేశం నీట మునిగింది. అప్పట్లో సుమారు 1700 మంది మరణించారు.

## బండి సంజయ్‌ను కాపాడిన జగన్మోహన్ రెడ్డి

ఢిల్లీ: నక్సల్స్ ఏరివేతే లక్ష్యంగా కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎందుకు ఎత్తివేయాలో చెప్పాలని తెలంగాణ సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్‌ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. శనివారం (ఆగస్టు 16న) కరీంనగర్‌లో 'నక్సల్స్ నరమేధం–మేథోమథనం' చర్చలో బండి సంజయ్ పాల్గొన్నారు. గత ప్రభుత్వాలు నక్సల్స్‌తో చర్చలు జరిపిన వారు ఏం సాధించారని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్న మాజీ సీఎం కేసీఆర్ నక్సలిజంపై తన వైఖరిని మార్చుకున్నారన్నారు. ఆపరేషన్ కగార్‌ను ఆపి నక్సలైట్లతో చర్చలు జరపాలని రేవంత్ రెడ్డి, కేసీఆర్ కోరటం హాస్యాస్పదమన్నారు.'నక్సలిజాన్ని పూర్తిగా అణచివేస్తాం. పేదరికం ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు. ఆపరేషన్ కగార్ ఆపేసి, మావోయిస్టులతో చర్చలు జరపాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ డిమాండ్ చేస్తున్నారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరణిస్తున్న ఇలాంటి తరుణంలో.. ఏబీవీపీ ఆధ్వర్యంలో నక్సల్స్ నరమేధం – మేధోమథనం పేరిట సదస్సు నిర్వహించడం స్వాగతించాల్సిన విషయం. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ దేశంలో 220 జిల్లాల్లో నక్సలైట్ల సమస్య ఉంది. మోదీ సర్కారు ఏర్పడిన తర్వాత 12 జిల్లాలకే ఈ సమస్య పరిమితమైంది. వచ్చే మార్చి నాటికి దేశంలో నక్సలిజం అనేది కనిపించకుండా పోతుంది. నక్సలిజం ఇప్పటి దాకా సాధించింది శూన్యం. డెవలప్‌మెంట్‌ను నక్సలైట్లు అడ్డుకున్నారు. నక్సలిజం దేనికి పనికిరాదనే విషయాన్ని సమాజం గుర్తించాలి. ఇప్పటి




దాకా 50 వేల మందిని నక్సలైట్లు పొట్టనబెట్టుకున్నారు. అనేక మంది విద్యార్థి పరిషత్ కార్యకర్తలను నక్సలైట్లు పొట్టనబెట్టుకున్నారు. ఏ స్వలాభం లేకుండా విద్యా రంగం సమస్యల పరిష్కారం కోసం పని చేసిన సంస్థ అఖిల భారత విద్యార్థి పరిషత్. ఏబీవీపీకి చెందిన 50 మంది కార్యకర్తలు, బీజేపీ కార్యకర్తలు నక్సల్స్ చేతిలో బలయ్యారు. శక్తివంతమైన భారతదేశం కావాలనే ఉద్దేశంతోనే ఏబీవీపీ కార్యకర్తలు పని చేశారు. జాతీయ జెండా ఎగరేశారంటూ సామా జగన్ రెడ్డి లాంటి ఏబీవీపీ కార్యకర్తలకు నక్సలైట్లు వార్నింగ్ ఇస్తూ పోస్టర్లు వేశారు. అయినా సరే ఏబీవీపీ కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు సమాంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయినా సరే దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం, పేదలు ఉన్న ప్రాంతం ఛత్తీస్‌గఢ్. అక్కడ జాతీయ పతాకాన్ని సైతం ఎగరేసే పరిస్థితి లేదు. దేశంలో నక్సలిజం పాతుకుపోయింది. ఏ జిల్లాలో, ఏ రాష్ట్రంలో పేదరికం లేకుండా నక్సలైట్లు చేయగలిగారో చెప్పాలి? తుపాకీ గొట్టం ద్వారా వాళ్లు సాధించింది ఏమిటి? నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భద్రత, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యం అనే మూడు విధానాలతో.. నక్సల్ ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నారు. నకల్సిజం నిర్మూలనలో నరేంద్ర మోదీ సర్కారు విజయవంతమైంది. ఆపరేషన్ కగార్ ఆపేయండని కేసీఆర్ కోరుతున్నారు. టేబుల్ మీద తుపాకీ పెట్టి చర్చలు జరిపే ప్రభుత్వం బీజేపీది కాదు. చర్చల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిందేమీ లేదు. తుపాకీ అనేది చట్టాన్ని కాపాడే పోలీసు, దేశాన్ని కాపాడే జవాన్ చేతిలోనే ఉండాలి తప్పితే.. విధ్వంసకర శక్తుల చేతిలో ఉండొద్దని మోదీ సర్కారు సంకల్పం తీసుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నక్సలిజాన్ని నిషేధించారు. మరి కేసీఆర్ నక్సలిజంపై నిషేధాన్ని ఎందుకు ఎత్తేయలేదు. రేవంత్ రెడ్డి కూడా ఆ పని ఎందుకు చేయట్లేదు. ఏబీవీపీ కార్యకర్తగా ఉన్నప్పుడు నక్సలైట్లు నా మీద కూడా పోస్టర్లు వేశారు. నేను పాటలు పాడినప్పుడు.. పాటలు పాడటం బంద్ చేయాలి లేదంటే ప్రజల మధ్య గుణపాఠం చెప్తామని పోస్టర్లు వేశారు. నేను మొన్ననే మాట్లాడా.. జగన్ మోహన్ రెడ్డి అనే సీఎం ఉన్నడు.. ఆయనే కాపాడిండు నన్ను. ఇప్పటికీ అనేక మంది విద్యార్థి

## వికలాంగ క్యాడెట్ల దుస్థితిపై కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక సూచనలు

న్యూఢిల్లీ: మన దేశంలో మిలటరీ ట్రైనింగ్ అనేది చాలా కీలకమైన ప్రక్రి య. దేశాన్ని రక్షించేందుకు యువత ఎంతో ఉత్సాహంతో ఈ శిక్షణలో పాల్గొంటారు. కానీ ఈ శిక్షణ సమయంలో కొందరు క్యాడెట్లు గాయాలపాలవుతారు. దురదృష్టవశాత్తూ ఈ గాయాల వల్ల వారు వైకల్యంతో బాధపడుతుంటారు. గాయాలు జరగడంతో, వారిని సర్వీసు నుంచి తొలగించి ఇంటికి పంపిస్తున్నారు. ఇక తర్వాత వారి జీవనం చాలా సవాలుగా మారుతుంది. ఈ సమస్యను గమనించిన సుప్రీంకోర్టు స్వయంగా దీనిని కేసుగా స్వీకరించి విచారణ చేపట్టింది. అలాంటి వారి కోసంఓ కథనం ఆధారంగా సమస్యను స్వీకరించిన జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌ల బెంచ్ దీనిపై విచారణ జరిపింది. సైనిక శిక్షణలో గాయపడి, వైకల్యంతో బాధపడుతున్న క్యాడెట్లు సైనిక సేవ నుంచి తొలగించబడుతున్నారు. వీరి జీవితాలు ఒక్కసారిగా మారిపోతున్నాయి. అలాంటి వారి కోసం ఏం చేయవచ్చని కోర్టు



కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి, రక్షణ, ఆర్థిక, సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది. కీలక సూచనలుఅలాంటి క్యాడెట్లకు మళ్లీ సైనిక సేవలో అవకాశం ఇవ్వడం సాధ్యమేనా? అని పరిశీలించాలని కోర్టు సూచించింది. ఒకవేళ వైద్యం తర్వాత వారు పనిచేయగలిగితే, వారిని తిరిగి సేవలోకి తీసుకోవచ్చా? అని కోర్టు ఆలోచన వెలిబుచ్చింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు మరికొన్ని సూచనలు కూడా చేసింది. క్యాడెట్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై తగిన చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించింది. గాయాల నుంచి కోలుకున్న వారిని తిరిగి సేవలోకి తీసుకోవచ్చా అనే అంశాన్ని పరిశీలించాలి. శిక్షణలో ఉన్న క్యాడెట్లకు బీమా సౌకర్యం కల్పించాలి. దివ్యాంగత కారణంగా తొలగించబడిన వారికి అందించే ఎక్స్ గ్రేషియా (తాత్కాలిక ఆర్థిక సహాయం) మొత్తాన్ని పెంచాలి. వారికి పునరావాసం కల్పించడానికి ప్రత్యేక పథకాలు తీసుకురావాలిఇది భవిష్యత్తులో రాబోయే శిక్షణార్థుల భద్రత కోసం కూడా ఎంతో కీలకం కానుందిదీనిపై ప్రభుత్వం తరపు న్యాయవాదులకు సెప్టెంబర్ 4, 2025న జరిగే తదుపరి విచారణలో తమ స్పందనను సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అయితే దీనిపై ప్రభుత్వం

## ఆస్పత్రిలో చేరిన ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ వైద్యులు ఏమన్నారంటే

ఒడిశా : మాజీ ముఖ్యమంత్రి, బిజు జనతా దళ్ (బీజేడీ) అధినేత నవీన్ పట్నాయక్ అనారోగ్యానికి గురయ్యారు. అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు భువనేశ్వర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు . ఆస్పత్రి వైద్యులు నవీన్ పట్నాయక్‌కు చికిత్స అందిస్తున్నారు. శనివారం రాత్రి నవీన్ పట్నాయక్ అసౌకర్యానికి గురికావడంతో వైద్యులు ఆయన నివాసానికి వెళ్లి పరీక్షించారు. అయితే, పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం తర్వాత ఆస్పత్రిలో చేరారు. నవీన్ పట్నాయక్ డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. చికిత్సకు సహకరిస్తున్నారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపాయి. వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతున్నట్లు పేర్కొన్నాయి. కొంతకాలంగా వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, ఇటీవలే ముంబైలో శస్త్రచికిత్స



చేయించుకున్న విషయం తెలిసిందే. ఆర్థరైటిస్ సమస్య కారణంగా వెన్నెముకకు జూన్‌లో శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే, రెండు నెలల్లోనే ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. నవీన్ పట్నాయక్ ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్న ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ప్రతిపక్ష నేత త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆ జగన్నాథుడిని ప్రార్థించారు. సుదీర్ఘకాలం ఒడిశా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నవీన్ పట్నాయక్, వరుసగా ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు. మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు ఆయన సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే, 24 ఏళ్లు ఒడిశాకు సీఎంగా సేవలందించిన నవీన్ పట్నాయక్ దూకుడుకు బీజేపీ అడ్డుకట్టవేసింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజు జనతాదళ్ పార్టీ పరాజయం పాలైంది. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరింది.

## మలసేకరణ సూట్‌కేస్‌లతో అలస్కా ట్రిప్‌లో పుతిన్ బాడీగార్డులు


అలస్కా: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. రెండు రోజుల క్రితం అలస్కాలో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ ఆయన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. పలు అంశాలపై వాళ్లు చర్చించారు. అయితే అలస్కా ట్రిప్ కోసం పుతిన్ బాడీగార్డులు .. మలసేకరణ సూట్‌కేసులను తీసుకెళ్లినట్లు సమాచారం ద్వారా తెలిసింది. దీనిపై కొన్ని మీడియా సంస్థలు కథనాన్ని రాశాయి. శుక్రవారం జరిగిన అలస్కా మీటింగ్ కోసం పుతిన్ బాడీగార్డులు .. పూప్ సూట్‌కేసులతో వెళ్లినట్లు ఆ కథనంలో చెప్పారు. అయితే పుతిన్ ఆరోగ్య సమాచారం విదేశీ శక్తులకు తెలియవద్దు అన్న ఉద్దేశంతో ఆ సూట్‌కేసులు తీసుకెళ్లారు. ఒవవేళ పుతిన్ మల, మూత్రాలు విసర్జిస్తే, వాటిని ప్రత్యేక బ్యాగుల్లో సేకరిస్తారు. ఆ బ్యాగ్‌లను సూట్‌కేసుల్లో పెట్టి మళ్లీ రష్యాకు తీసుకెళ్తారు. గతంలో ఇలాంటి ఘటనలు జరిగాయి. అలస్కా పర్యటన సమయంలో ప్రత్యేక బలగాలు పుతిన్‌కు భద్రత కల్పించాయి. ఆ టూర్ మొత్తం బాడీగార్డులు



ఆయన్ను చుట్టుముట్టి ఉన్నారు. రష్యా అధ్యక్షుడికి చెందిన ఫెడరల్ ప్రొటెక్షన్ సర్వీస్(ఎఫ్‌పీఎస్) సాధారణంగా మల, మూత్రం సేకరిస్తుంది. 2017లో పుతిన్ ఫ్రాన్స్ టూరుకు వెళ్లారు. ఆ సమయంలో ఆయన మలమూత్రాన్ని సపరేటు బ్యాగుల్లో సేకరించారు. వియన్నా విజిట్ సమయంలో కూడా ఇలాంటి ఘటన జరిగింది. ఆ సమయంలో ఆయన పోర్టబుల్ టాయిలెట్ వాడారు. 1999లో రష్యా అధినేతగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆయన ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పుతిన్‌కు 72 ఏళ్లు. అయితే ఆయన ఆరోగ్యంపై ఇటీవల విమర్శలు వస్తున్నాయి. ఆరోగ్యం సరిగా లేదని పుకార్లు పుడుతున్నాయి. కజకస్తాన్‌లోని ఆస్తానాలో ఆయన కాళ్లు ఇబ్బందికరంగా కనిపించాయి. బహుశా పుతిన్‌కు పార్కిన్‌సన్ వ్యాధి ఉన్నట్లు వైద్యులు అంచనా వేశారు. బెలారస్ అధ్యక్షుడిని కలిసిన సమయంలోనూ పుతిన్ కొంత ఇబ్బందిపడ్డాడు. రష్యా అధ్యక్ష కార్యాలయం మాత్రం ఆ ఆరోపణలను కొట్టిపారేసింది.

## ఢిల్లీలో డేంజర్ మార్క్ దాటిన యమునా నది హత్నీకుండ్ బ్యారేజ్ 18 గేట్లు ఎత్తివేత

న్యూఢిల్లీ: యమునా నదిఉప్పొంగుతున్నది. దేశ రాజధాని ఢిల్లీలో యమునా నది డేంజర్ మార్క్ దాటి ప్రవహిస్తోంది. ఆగస్టు 19వ తేదీ నాటికి 206 మీటర్ల మార్క్‌ను యమునా నది తాకనున్నట్లు కేంద్ర జల సంఘం పేర్కొన్నది. 205.33 మీటర్లను డేంజర్ మార్క్‌గా గుర్తిస్తున్నారు. ఒకవేళ నది 206 మీటర్లను తాకితే, అప్పుడు ఢిల్లీలో తరలింపు ప్రక్రియ చేపట్టనున్నారు. ఉదయం 7 గంటల సమయంలో.. ఓల్డ్ రైల్వే బ్రిడ్జ్ వద్ద యమునా నది ప్రవాహం 204.8 మీటర్లుగా ఉన్నది. ఆదివారం సాయంత్రం204.6 మీటర్లుగా ఉన్నది. అయితే వార్నింగ్ మార్క్‌ను మాత్రం 204.5 మీటర్లుగా ఫిక్స్ చేశారు. గత రెండు రోజుల నుంచి వరుసగా వార్నింగ్ మార్క్‌పైనే నది ప్రవహిస్తున్నట్లు గుర్తించారు. అన్ని ఏజెన్సీలు అప్రమత్తంగా ఉన్నట్లు అధికారులు చెప్పారు. వరద ఉధృతిని సమీక్షించేందుకు



ఓల్డ్ రైల్వే బ్రిడ్జ్‌ను కీలకమైన పాయింట్‌గా భావిస్తారు. యమునా నది ప్రవాహంవజీరాబాద్, హత్నీకుండ్ బ్యారేజ్‌ల నుంచి వస్తున్న నీటితో.. ఢిల్లీలో యమునా నది నీటిమట్టం పెరిగింది. హత్నీకుండ్ నుంచి 58,282 క్యూసెక్కుల నీటిని రిలీజ్ చేశారు. వజీరాబాద్ నుంచి గంటకు 36,170 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అయితే ఈ నీరు ఢిల్లీని చేరేందుకు కనీసం 50 గంటలు పట్టే అవకాశం ఉన్నది. ఈ సీజన్‌లో తొలిసారి హత్నీకుండ్ బ్యారేజ్‌లో ఉన్న అన్ని 18 గేట్లను ఎత్తివేశారు. హర్యానా, పంజాబ్‌కు ఐఎండీ తాజా వార్నింగ్ ఇచ్చింది. ఆ రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొన్నది. కర్నల్, ఇంద్రి, తనేసర్, అంబాలా, పాటియాలా, మొహాలీ, లుధియానాకు భారీ వర్ష సూచన ఉన్నది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI, MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail medaktoday89@gmail.com-cll, 9948265095-9494117870..Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO, TELTEL 2023 ,88524, medaktoday89@gmail.com 9948265095..